కొత్తపల్లెకు.. సరికొత్త శోభ!

- మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవతో రూ. 3 కోట్లు మంజూరు
- పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు
- పల్లెకు పట్టణ శోభ సంతరించుకున్న వైనం
- సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం



ఎస్సీ కాలనీ వరకు నిర్మించిన సీసీ రోడ్డు



నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం



నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య భవనం

డోన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తుంది. ప్రజల వద్దకే పాలనలో భాగంగా నిర్మించిన సచివాలయ, ఆర్బీకే, హెల్త్ క్లినిక్ భవనాలతో పల్లెల్లో పట్టణ శోభ నెలకొంది. ప్రత్యేకించి నియోజకవర్గ కేంద్రం డోన్‌కు యూ కొత్తపల్లె కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండేది. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆ గ్రామం అభివృద్ధి బాట పట్టింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరువతో మంజూరైన రూ. 3 కోట్లతో కొత్తపల్లెలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం యూ. కొత్తపల్లె గ్రామంలో 2,355 జనాభా ఉండగా 1,600 మంది ఓటర్లు ఉన్నారు. కనీస మౌలిక వసతుల కరువైన గ్రామంలో ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలతోపాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వ లు నిర్మిస్తుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.20లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ. 40లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ. 17.50లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్రం, రూ.18లక్షలతో హైస్కూల్‌కు ప్రహరీ నిర్మాణం జరిగింది. అదేవిధంగా బొరుగుల వారి ఇంటి నుంచి ఎస్సీ కాలనీ వరకు, బండె నవాజ్ ఇంటి నుంచి ఎస్సీ కాలనీ వరకు, దస్తగిరి ఇంటి నుంచి తెలుగు సుధాకర్ ఇంటి వరకు, బాబు ఇంటి నుంచి కార్పెంటర్ మాబు ఇంటివరకు, ఎస్సీ కాలనీ నుండి కాశింబీ ఇంటి వరకు,ఎస్సీ కాలనీ నుంచి కొండపైన రహీం ఇంటివరకు సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్త యింది. నాడు– నేడు పథక కింద రూ. 20 లక్షలతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి. ప్రైవే ట్ స్కూళ్లను మరిపిస్తున్నాయి ప్రభుత్వ పాఠశాల లు.కొత్తపల్లెకు సరికొత్త శోభ సంతరించుకోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి బుగ్గ న రాజేంద్రనాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు కొత్తపల్లె గ్రామస్తులు.

రేపు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న మంత్రి బుగ్గన

డోన్ : మండలంలోని యు.కొత్తపల్లె గ్రామంలో ఈనెల 30వ తేదీన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పూర్తయిన ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వై.విద్య ఒక ప్రకటనలో తెలిపారు. రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయం నూతన భవనం, రూ. 17.50లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా రహదారులు, హైస్కూల్ ప్రహరీని ప్రారంభిస్తారన్నారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి పాల్గొంటారని వివరించారు. సాయంత్రం డోన్ పట్టణ సమీపాన రూ. 40కోట్లతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులు, రూ.9కోట్లతో నిర్మిస్తున్న ఆధునిక కూరగాయల మార్కెట్ సముదాయాన్ని, రూ. 3కోట్లతో చేపట్టిన క్లబ్ హౌస్ నిర్మాణం పనులను మంత్రి బుగ్గన పరిశీలిస్తారని ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు.

మంత్రి బుగ్గన చొరువతోనే అభివృద్ధి



ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరువతోనే మా గ్రామం యు. కొత్తపల్లె అభివద్ధి చెందింది. మౌలిక వసతుల కల్పనకు విరివిగా నిధులు మంజూరు చేయించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తీరుతున్నాయి. మా గ్రామాభివద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న మంత్రి బుగ్గన సాయం మరువం. ప్రత్యేక కృతజ్ఞతలు.

– లద్దగిరి మిన్నెల్ల హుసేన్, యు కొత్తపల్లె గ్రామం.

ఊహించలని అభివృద్ధి



యు కొత్తపల్లె గ్రామంలో ఊహించని అభివృద్ధి జరిగింది. ఈ ఘనత మంత్రి బుగ్గనకే దక్కుతుంది. డోన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాలు సంతరించుకున్నాయి.అన్ని సేవలు అందుతున్నాయి. ఈ సమయంలో నేను సర్పంచ్‌గా ఉండడం నా అదృష్టం. మంత్రి బుగ్గన సాయం మరువం.

– వై విద్య, సర్పంచ్, యు కొత్తపల్లె

అన్నివిధాలా అభివద్ధి చేస్తాం



ప్రజలకు మౌళిక వసతులను కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నాం. త్వరలోనే వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ మంచినీటిని అందిస్తాం. సీసీ రోడ్లు, డ్రై నేజీల నిర్మాణానికి అత్యధిక నిధులు కేటాయిస్తున్నాం. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అంకిత భావంతో కృషి చేస్తున్నారు. – రేగటి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ, డోన్.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు



మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల : రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ముస్లిం సోదరులకు బుధవారం బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీదు పండుగను ముస్లిం సోదరు లు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. అల్లా కరుణతో అందరికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ఆయన బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు.

బక్రిద్, తొలి ఏకాదశి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్: బక్రిద్, తొలి ఏకాదశి పండుల సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముస్లిం, హిందూ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం, హిందూ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే బక్రీద్, తొలి ఏకాదశి పర్వదినాలు ఒకే రోజు గురువారం రావడం సంతోషకరమన్నారు. రైతులకు, రైతు కూలీలకు, కార్మికుల అన్ని వర్గాల ప్రజలకు దేవుని ఆశీస్సులు కలుగాలని ఎమ్మెల్యే కాటసాని కోరారు.

చెక్ పోస్టుల ఏర్పాటు

డోన్ టౌన్ : బక్రీద్ పర్వదిన సందర్భంగా గోవుల రవాణను అరికట్టేందుకు పట్టణం చుట్టూ మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ పెనుగొండ శేషయ్య బుధవారం తెలిపారు. గురువారం బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

క్లుప్తంగా

1న మున్సిపల్ పరిపాలన భవనం ప్రారంభం



ప్రారంభోత్సవానికి ముస్తాబైన మున్సిపల్ పరిపాలన భవనం

డోన్ : స్థానిక పాతబస్టాండ్ నుండి రైల్వేస్టేషన్‌కు వెళ్లే బుగ్గన మార్గ్ సమీపంలో నిర్మించిన మున్సిపల్ నూతన పరిపాలన భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. రూ.26లక్షలతో నిర్మించిన ఈ పరిపాలన భవనాన్ని జూలై 1న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభిస్తారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. పాతపేటలో ప్రస్తుతం నిర్వహిస్తున్న పరిపాలన భవనాన్ని ఈ నూతన భవనంలోకి మార్చబడుతుందని ఆయన పేర్కొన్నారు.

సన్మానం

కోవెలకుంట్ల: స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి బదిలీపై వెళ్తున్న తేజ్‌మోహన్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ కేశవరావుతోపాటు ఉపాధ్యాయులు తేజ్ మోహన్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరెడ్డి, రాజు, శశాంక, భాస్కర్ నాయక్, గురువయ్య, నవీన్ పాల్గొన్నారు.

బహిరంగ వేలంలో రూ.34.65లక్షల ఆదాయం



బహిరంగవేలం నిర్వహిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం ఆవరణలో టెంకాయల అంగడి, కూల్ డ్రింక్ షాపు, క్యాంటిన్ల నిర్వహించేందుకు నిర్వహించిన బహిరంగవేలాల ద్వారా ఆలయానికి రూ.34,65,555 ఆదాయం వచ్చిందని ఈఓ రామానుజన్ బుధవారం తెలిపారు. బుధవారం నిర్వహించిన బహిరంగ వేలాల్లో మొత్తం 11 మంది పాటదారులు పాల్గొనగా టెంకాలయ అంగడిని తిరుపతయ్య రూ.25.55,555 వేలంపాటతో దక్కించుకున్నారు. అలాగే క్యాంటిన్‌ను శివనాగిరెడ్డి రూ.2.70 లక్షలు,కూల్‌డ్రింగ్ షాపును ప్రేమ్‌శేఖర్ రూ.6.40 వేలకు దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు. గత ఏడాది కంటే అదనంగా రూ.1.70లక్షల ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు.

ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

బనగానపల్లెరూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాణేల ప్రదర్శన జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతా దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు బడేసాహెబ్ మాట్లాడుతూ నాణేల ప్రాముఖ్యతను వివరించారు. అమెరికా, మలేషియా, సౌది, చైనా, బెలారస్, రష్యా, నేపాల్ తదితర దేశాల కరెన్సీ నోట్లు ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి, విజయకుమారి,ఉమామహేశ్వరరెడ్డి, సుధాకర్ రెడ్డి,నరేంద్రనాథ్‌రెడ్డి,నాగరాజారెడ్డి,రవికుమార్,వహిదా,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సాహం

కోవెలకుంట్ల: ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు ఏపీఓ శ్రీవిద్య తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పథకం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో వంద ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగుకు లక్ష్యం నిర్దేశించామన్నారు.మామిడి,చీని, నిమ్మ, సపోట, జామ తదితర పంటలు సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అడిగిన వారందరికీ ఉపాధి పనులు చూపించాల్సిన బాధ్యత ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లపై ఉందన్నారు.

పకడ్బందీగా భూముల రీ సర్వే

ప్యాపిలి: మండల పరిధిలోని ఎస్ రాయంపేట, వెంగళాంపల్లి గ్రామాల్లో పకడ్బందీగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్ రాయంపేటలో జూలై 31 లోగా 1,054.68 ఎకరాలు, వెంగళాంపల్లిలో ఆగస్టు 8వ తేదీలోగా 3,027.23 ఎకరాల్లో రీ సర్వే చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఇచ్చిన నోటీసు ఆధారంగా సర్వే నిర్వహించే రోజు రైతులు తమ పొలాల వద్దకు చేరుకుని హద్దులు చూపించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్యాపిలి: విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న కారణంగా జలదుర్గం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు గురువారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామకృష్ణాపురం, గార్లదిన్నె, మాధవరం గ్రామాల్లో ఉదయం 10 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న విజయభాస్కర్ నాయుడు

డోన్ టౌన్ : గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకునే ప్రోత్సహించాలని హౌసింగ్ పీడీ విజయభాస్కర్‌నాయుడు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం డోన్‌కు వచ్చిన ఆయన స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, హౌసింగ్ డీఈ రాజశేఖర్, ఏఈలు నాగభూషణం, వీరేంద్రతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 15వ తేదీలోపు గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికీ మొదలు పెట్టని లబ్ధిదారులను కలిసి ఇంటి నిర్మాణం ప్రారంభించే విధంగా చర్యలు తసుకోవాలని, అవసరమైన వారికి అడ్వాన్సుగా రూ20వేలు అందించాలని సూచించారు.

పొదుపు రుణాలను రికవరీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైకేపీ పీడీ శ్రీధర్ రెడ్డి

అవుకు: పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను త్వరితగతిన రికవరీ చేయాలని డీఆర్‌డిఏ వైకేపీ పీడీ శ్రీధర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం మండల సమైక్య రికార్డులను పరిశీలించి, సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్రం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. అదేవిధంగా మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. అవుకు మండలంలో స్త్రీ నిధి రుణాలు రూ.34లక్షలు, ఉన్నతి రుణాలు రూ.37లక్షలు, సామాజిక పెట్టుబడి నిధి రుణాలు రూ.56లక్షలు ఇంకా రికవరీ కావాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ గురుస్వామి, ఎల్‌సీ నర్సయ్య, ఏపీఎం విజయ గోపాల్, సీసీలు జయమ్మ, రవికుమార్, భీమేష్, అకౌంటెంట్ ఓబులేసు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు అభినందనీయం



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధిస్తుండడం సంతోషకరమని బనగానపల్లె మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ మోహన్‌బాబు అభినందించారు. మండలంలోని పసుపల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు చెన్నబోయిన సంతోష్(490/600) కుమ్మరి శ్రావణి(460/600) చెర్లోపల్లి ధనుష్(450/600)కు హెచ్ఎం రవీంద్ర అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు. పవన్ ఫర్టిలైజర్స్ షాపు యజమాని బింగిమళ్ల పవన్‌కుమార్ తన తండ్రి బింగిమళ్ల నాగభూషణం జ్ఞాపకార్థం విద్యార్థులకు వరుసగా రూ.10వేలు,రూ.3వేలు, రూ.2వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

'యువత కోసం బుగ్గన' కార్యక్రమానికి తరలిరావాలి

ప్యాపిలి: స్థానిక లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించనున్న 'యువత కోసం బుగ్గన' కార్యక్రమానికి యువత అధిక సంఖ్యలో తరలి రావాలని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. యువత కోసం కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి మంత్రి యువతకు వివరిస్తారన్నారు. యువత ఆర్థికాభివృద్ధికి భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాల'గురించి మంత్రి వివరిస్తారని తెలిపారు.

త్యాగాలకు ప్రతీక బక్రీదు పండుగ

బేతంచెర్ల : త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగను గురువారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని మండల ఖాజీ నూర్ అహ్మద్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బేతంచెర్ల పట్టణంలోని ముస్లిం సోదరులు కొలుములపల్లె రహదారిలోని ఈద్గా వద్దకు ఉదయం 8:00 గంటలోపు చేరుకోవాలన్నారు. అల్లా ప్రార్థనలతో తమ ఆత్మను శుద్ధి గావించుకోవాలన్నారు. ప్రతిఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ఆయన ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

పశువుల ఎరువుతో కర్బన శాతం పెరుగుదల



మట్టి నమూలు సేకరించే విధానం చూపుతున్న దృశ్యం

డోన్ టౌన్: పశువుల ఎరువుల వాడకంతో భూమిలో కర్బన శాతం పెంచుకోవచ్చని యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని కామగానికుంట్లలో బుధవారం ఆర్బీకేలో 'వర్షా కాలం సన్నద్ధం' కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఓ అబ్దుల్ షఫీ, రైతులతో కలిసి వారు పొలానికి వెళ్లి భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానాన్ని చేసి చూపించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల కొత్త రకం వంగడాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డోన్ ప్రాంతంలో కేవీకే తరుపున సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రైతులకు సేవలందించునున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చంద్రన్న తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన గూటిపల్లె టీడీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లె గ్రామానికి చెందిన 40 మంది టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం పట్టణంలోని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో వైఎస్సార్ సీపీ నాయకులు బీరవోలు నాగేశ్వర్‌రెడ్డి, వెంకటస్వామి, సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు డాక్టర్ శేఖర్, శేషయ్య, భాస్కర్, మద్దిలేటి, భీమన్న గారి రాజశేఖర్, శేఖర్, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావుతో పాటు 32 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి బుగ్గన వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరినట్లు డాక్టర్ శేఖర్ తెలిపారు. అనంతరం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నగర పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రజలతో గ్రామాల అభివృద్ధి, సమస్యలపై మండల అధికారుల సమక్షంలో చర్చించారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, గ్రామాల అభివృద్ధికీ కృషి చేయాలని అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, యాకోబ్, చింతల నాగిరెడ్డి పాల్గొన్నారు.

బెదరింపుల కేసు నమోదు

అవుకు: మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై బుధవారం బెదిరింపుల కేసు నమోదు చేసామని ఎస్ఐ నరేంద్ర కుమార్ తెలిపారు. రామాపురం గ్రామానికి చెందిన నర్రావుల సుబ్రహ్మణ్యం ఇంటి ఎదుట అదే గ్రామానికి చెందిన చాకలి మహేష్, చాకలి సుభాష్ మోటార్ సైకిల్‌పై పదేపదే తిరుగుతున్నారు. సుబ్రహ్మణ్యం భార్య రామలక్ష్మమ్మ వారిని ఎందుకు ఇలా ఇంటిముందర తిరుగుతున్నారు అని నిలదీసింది. దీంతో వారిద్దరు ఆమెను అసభ్య పదజాలంతో దూషించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిన్ను, నీ భర్తను చంపుతామంటూ కత్తి చూపుతూ బెదించారని తెలిపారు. నర్రావుల సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సంజామల: పొలంలో అక్రమంగా సేద్యం చేపట్టిన వ్యక్తులపై బుధవారం కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రతాప్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కమలాపురి గ్రామంలో ముక్కమల్ల నాగార్జున రెడ్డి పొలంలోకి అదే గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద వెంకట రాముడు, కుమ్మరి సుబ్రహ్మణ్యం, బోడిదిన్నె రాముడు అక్రమంగా వెళ్లి సేద్యం చేస్తున్నారు. నా పొలంలో సేద్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించిన నాగార్జునరెడ్డిని ఈ పొలం మాదంటూ నిందితులు బెదరించారని ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

కోవెలకుంట్ల: స్థానిక ఆళ్లగడ్డ ప్రధాన రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు బనగానపల్లె పట్టణానికి చెందిన దస్తగిరి అసాన్‌బీ బైక్‌పై ఆళ్లగడ్డకు వెళ్తుండగా పట్టణ శివారులోని పేరాబిల్డింగ్స్ వద్ద బైక్ అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. బైక్‌పై నుంచి కింద పడిన అసాన్‌బీ తలకు తీవ్రగాయాలు అయ్యాయి. 108లో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం నంద్యాలకు తరలించారు.

బైక్ చోరీ

డోన్ టౌన్ : పట్టణంలో ఇటీవల బైకులు వరుసగా చోరీకి గురవుతున్నాయి. బైపాస్ జాతీయ రహదారి ప్రక్కన ట్రాక్టరు గ్యారేజ్‌లో కొన్ని రోజుల క్రితం మెకానిక్ రవికుమార్‌కు చెందిన హీరో హోండా స్ప్లెండర్ ఏపీ21సీఏ 2498 బైకు చోరీకి గురికాగా బుధవారం డోన్ రైల్వే స్టేషన్‌లో విధులు నిర్వహించే అబ్బులోమ్‌కు చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ నంబరు ఏపీ39సీహెచ్.5710 బైక్ చోరీ అయ్యింది. స్టేషన్ బయట ఉంచి విధులకు వెళ్లిన ఆయన సాయంత్రం వచ్చేసరికి బైక్ లేదు. దీంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లె–ముద్దవరం గ్రామాల మధ్య బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హనుమాన్ నగర్ కాలనీకి చెందిన గోపాల్ నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. గోపాల్ నాయుడు వెల్దుర్తిలో ఉండే కుతూరు దగ్గరకు వెళ్తుండగా బైక్‌పై బోల్తాపడింది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో బాధితుని బేతంచెర్ల సీహెచ్‌సీ కీ తరలించారు.

విద్యా సంస్థలను తనిఖీ చేయండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

డోన్ టౌన్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీసుధ విద్యా సంస్థలను తనిఖీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఐఎఫ్‌టీయూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ధర్మారం రంగనాయకులు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు మల్లిక, వినోద్, మహేష్, పవన్, సోమశేఖర్, శివశంకర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థలపై దాడులు నిర్వహించి పుస్తకాల గోడౌన్‌లను సీజ్ చేసిన ఎంఈఓ శ్రీసుధ విద్యా సంస్థలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. శ్రీసుధ విద్యా సంస్థల పుస్తకాలు కోట్రికె శేషయ్య క్వాటర్స్‌లో అక్రమంగా నిల్వ ఉన్నాయని తెలిపినా ఎందుకు స్పందన లేదని, ఇప్పటికైనా తనిఖీ చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ విద్యా సాగర్‌కు వినతి పత్రం అందజేశారు.

ధ్రువీకరించిన విత్తనాలు కొనుగోలు చేయాలి

సంజామల: ప్రసిద్ధి చెందిన విత్తన కంపెనీలు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు రైతులకు సూచించారు. మండల పరిధిలోని ఆకుమల్లలో పద్మావతి వెజిటేబుల్ నర్సరీని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు లేదా నారను తీసుకునేటప్పుడు విత్తనం రకం కంపెనీ, నిర్ణీత గడువు చూసి తీసుకోవాలన్నారు. అదేవిధంగా దుకాణం నుంచి రసీదును రైతు పేరు మీద ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోవెలకుంట ఉద్యాన శాఖ అధికారి ధరణి, బీఏఏలు మానస, చెన్నయ్య రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలి

బేతంచెర్ల: మూడు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ పీడీ నిర్మల తల్లిదండ్రులకు సూచించారు. మండల పరిధిలోని సిమెంట్ నగర్, బుగ్గానిపల్లెతండా అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం పీడీ పరిశీలించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. టీచర్లకు సూచనలు చేశారు. అలాగే నాడు–నేడు కింద జరుగుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణాలను పరిశీలించారు.

ఎస్సీ వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యం

డోన్ టౌన్ : ఎస్సీవర్గీకరణ సాధించడమే అంతిమ లక్ష్యమని ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ రాజు అన్నారు. జూలై7వ తేది విజయవాడలో జరిగే జన జాగృతి కార్యక్రమంపై బుధవారం నిర్వహించిన కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ వర్గీకరణ సాధన కోసం నిర్వహించే జన జాగృతి సమావేశానికి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ జీవన్, నాయకులు అశోక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

డోన్ టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలు అందించాలని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కార్యాలయం ఆవరణలో బుధవారం సచివాలయం సిబ్బంది, వలంటీర్లతో జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి సాంకేతిక, ఇతర కారణాల వలన లబ్ధి చేకూరకున్న వారిని గుర్తించి వారికి అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆ దిశగా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది గడప గడపను సందర్శించి అర్హులను గుర్తించాలని సూచించారు.

ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్‌లో జాతీయ అవార్డు

కోవెలకుంట్ల: స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులు హరిత జాతీయ స్థాయిలో వార్డు స్కాలర్‌షిప్ కొవసం చేసుకున్నారు. అలాగే ఓబులేసు, లోకేల్ ఎక్సలెన్స్ అవార్డును గెలిపొందారు. ఇండియన్ టాలెంటెడ్ ఒలంపియాడ్ సంస్థ 2022–23 సంవత్సరానికి టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. బెస్ట్ స్కూల్, బెస్ట్ ప్రిన్సిపాల్ ఎన్నుకోబడిన హెడ్ మాస్టర్ సిస్టర్ లతితా శ్యామల, జాన్‌మేరి సిస్టర్‌లకు ఎంఈఓ వెంకటసుబ్బయ్య అవార్డులను అందజేశారు.

కుష్టువ్యాధి నిర్ధారణకు ఇంటింటి సర్వే

అవుకు: ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కునుకుంట్ల కొండమనాయునిపల్లె, గుండ్లశింగవరం, అవుకు గ్రామాల్లో కుష్టువ్యాధి నిర్ధారణకు బుధవారం హెల్త్ సూపర్‌వైజర్లు కమాల్ సాహెబ్, వేణుగోపాలరాజు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు జ్యోష్ణ, చంద్రకళ, సునీత, సీహెచ్ఓలు లావణ్య, ప్రమీలా భాయి, శ్రీలేఖ, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను సేకరించారు. అదేవిధంగా కుష్టు వ్యాధి లక్షణాలను వివరించారు.

రక్త దానం

డోన్ టౌన్: పెంచికలపాడు విశ్వ భారతి కాన్సర్ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న జిబ్రాన్ బాషాకు ఓ నెగిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న ట్రో ణాచలం సేవా సైనికుడు యూనుస్‌బాషా బుధవారం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. కార్యక్రమంలో సేవా సైనికులు షాదిఖానా రాజు, ఓంమేశ్వరరెడ్డి, కిరాణం రఫీలు పాల్గొన్నారు.